క్లుప్తంగా

శ్రీవారి భక్తులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): పెరటాసి మాసం మూడో శనివారం కాలినడకన తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తున్న భక్తులకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎంపీటీసీలు నరేష్‌రెడ్డి, యోగానందరెడ్డి, వార్డు సభ్యులు మునీంద్ర రాయల్, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: తిరుమలకు నడిచి వెళ్లే భక్తులకు సరోజినీ దేవి రోడ్డులోని సీతారామాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానం చేశారు. డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి, నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి కెఎల్.శర్మ, రమణ, ట్రెక్కింగ్ బాలు, ఆర్ఆర్. శ్రీనివాస్, రాధాకృష్ణవర్మ, జయచంద్ర, ఫాయ్ వైస్రాయ్ మేనేజర్ మదన్‌మోహన్, మురళి, అనంతవీధి సత్య పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు



విజేతలను అభినందిస్తున్న వీసీ భారతి

తిరుపతి సిటీ : కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో ఈనెల ఒకటి నుంచి 3వ తేదీ వరకు జరిగిన నాలుగో సౌత్‌జోన్ పెన్కాక్ సిలాట్ చాంపియన్ షిప్ పోటీల్లో పద్మావతి మహిళా యూనివర్సిటీ విద్యార్థినులు ప్రతిభ చూపారు. ఒక స్వర్ణం, మూడు రజితం, 2 కాంస్య పతకాలు సాధించారు. వారిని శనివారం వీసీ భారతి అభినందించారు. రిజిస్ట్రార్ రజిని, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ సారా సరోజిని పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యమే లక్ష్యం



ఆరోగ్య సురక్ష పత్రాలను అందజేస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్టు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. ఆమె శనివారం 7, 9 డివిజన్ల ప్రజల సౌకర్యార్థం చేపల మార్కెట్ వెనుకనున్న సచివాలయ ఆవరణలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నగర ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికీ వలంటీర్, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ కార్యదర్శులు వెళ్లి సర్వే చేస్తారని తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి టోకెన్ ఇచ్చి వైద్య శిబిరానికి తీసుకువచ్చి వైద్యం అందించనున్నట్టు చెప్పారు. శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 800 మంది వైద్య సేవలు పొందినట్టు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దూదికుమారి, మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీస్ డాక్టర్ నరేంద్ర రెడ్డి, సూపరింటెండెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.



రోగులకు వైద్య సేవలను అందజేస్తున్న అడిషనల్ డీఎంహెచ్‌వో అరుణ సులోచన దేవి

చంద్రగిరి: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ అరుణ సులోచన దేవి తెలిపారు. ఆమె శనివారం రామిరెడ్డిపల్లి పంచాయతీలో శనివారం నిర్వహించిన జగన్న ఆరోగ్య సురక్ష క్యాంపును పరిశీలించారు. ఇక్కడికి నాగయ్యగారిపల్లి, కూచువారిపల్లి, రామిరెడ్డిపల్లి, హరిజనవాడకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పరీక్షలను చేయించుకున్నారు. ఆమె మాట్లాడుతూ గతంలో వైద్యశాలకు వెళ్లేవారమని, ప్రస్తుతం ఇంటి వద్దే మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు చెప్పారు. రామిరెడ్డిపల్లిలో ఇంత పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి వైద్య సేవలను పొందేందుకు ఏర్పాట్లు చేసిన సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో రమేష్‌బాబు, ఎంఈవో లలిత కుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

తిరుపతి తుడా : నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. ఆమె శనివారం అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్లు, మురుగు కాలువలు, సీసీ రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నాణ్యత లోపించకుండా చూడాలని సూచించారు. మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డీఈలు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, రవీంద్రారెడ్డి, మహేష్, రాజు, శ్రావణి, నరేంద్ర పాల్గొన్నారు.

ఎంబీయూలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో ఎంబీయూ వీసీ నాగరాజ రామారావు, అధ్యాపకులు

చంద్రగిరి: మోహన్‌బాబు యూనివర్సిటీ పూర్వవిద్యార్థులు శనివారం దాసరి ఆడిటోరియంలో ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఇందులో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని తమ ఎదుగుదలకు కృషి చేసిన ఆనాటి అధ్యాపకులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థి, రేణిగుంట డీఎస్పీ భవ్యశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 19 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించబోయే మోహన మంత్ర కార్యక్రమానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ నాగరాజ రామారావు మాట్లాడుతూ తల్లి, బిడ్డకు ఉన్న సంబంధం ఎలాంటిదో విద్యార్థికి, విద్యాలయానికి ఉన్న సంబంధం అలాంటిదన్నారు. ఇక్కడ చదువుకుంటున్న 20 మంది విద్యార్థులకు బెంగళూరులోని తన కంపెనీలో ఉద్యోగవకాశాలు కల్పిస్తానని మరో పూర్వ విద్యార్థి భరణీ చంద్ర తెలిపారు. రిజిస్ట్రార్ సారథి, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భాష్యంలో టాలెంట్ హబ్



టాలెంట్ హబ్‌లో పాల్గొన్న విద్యార్థులు



విజేతలతో ప్రిన్సిపాళ్లు శ్రీనివాసులు, ఆంజనేయులు

తిరుపతి ఎడ్యుకేషన్: ధనలక్ష్మీనగర్, వరదరాజ నగర్‌లోని భాష్యం స్కూళ్లలో శనివారం విద్యార్థులకు భాష్యం టాలెంట్ హబ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు భాష్యం జోనల్ ఇన్‌చార్జి లక్ష్మణ్, ప్రిన్సిపాళ్లు శ్రీనివాసులు, ఆంజనేయులు బహుమతులు అందజేశారు. భాష్యం జోనల్ ఇన్‌చార్జి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యతో పాటు అన్ని రకాల ప్రతిభలను గుర్తించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి భూ దందా

చంద్రగిరి: మండలంలో టీడీపీ నాయకుల భూ దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. మరొకరి భూమిలో అక్రమంగా రోడ్డు వేయడంతో పాటు అడ్డొచ్చిన వారిపై దాడులకు తెగబడుతున్నారు. బాధిత మహిళ సుభాషిణి శనివారం పోలీసులను ఆశ్రయించింది. చంద్రగిరి పాతపేటకు చెందిన గురువారెడ్డికి పిచ్చినాయుడుపల్లి లెక్క దాఖలా సర్వే నంబరు 666–2, 666–4, 666–7లలో 1986లో ప్రభుత్వం 2.05 ఎకరాలకు డీకేటీ పట్టా మంజూరు చేసింది. జూలైలో రాధమ్మ, పూర్ణిమ, రమేష్ వారి పొలాల్లో ప్లాట్లు వేశారు. వాటికి దారి లేకపోవడంతో అప్పట్లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌బాష సహకారంతో గురవారెడ్డి పొలంలో దౌర్జన్యంగా రోడ్డు వేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దు రాళ్ల ఏర్పాటుచేశారు. మూడు రోజుల క్రితం గౌస్‌బాష తన అనుచరులతో పొలంలోకి ప్రవేశించి హద్దురాళ్లను తొలగించి రోడ్డును వేశాడు. అడ్డుకున్న బాధితులు సుభాషిణి మామ గురువారెడ్డి, భర్త అయ్యప్పపై వారు దాడి చేశారు. బాధితురాలు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

ఏవో భారతికి పదోన్నతి

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఓ) కార్యాలయంలో పరిపాలనాధికారి (ఏవో)గా పనిచేస్తున్న భారతికి పదోన్నతి లభించింది. ఆమెకు విజయవాడలోని ఇంటర్ విద్యామండలిలో జాయింట్ సెక్రటరీగా పదోన్నతి కల్పిస్తూ ప్ర భుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆమెను శనివారం ప్రభుత్వ జూనియర్ కళా శాలల ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జీజేసీఈఎఫ్) జిల్లా అధ్యక్షుడు నాదెండ్ల శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి జలగం రామాంజలు, కోశాధికారి ఎ.శ్రీనివాసులు, నాయకులు ఎస్.వెంకటసుబ్బమ్మ, వైవి.రాధ, ప్రేమ, శంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి సత్కరించి అభినందించారు.

ముగిసిన రామాయణ సప్తాహం

తిరుపతి కల్చరల్: అన్నమాచార్య కళామందిరంలో శనివారం గరికపాటి రమేష్‌బాబు చేపట్టిన రామాయణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వారం రోజులుగా చేపట్టిన రామాయణ సప్తాహ ప్రవచనం శనివారం ముగిసింది. ప్రవచన కర్త గరికపాటి రమేష్‌బాబు ఉత్తరాకాండ గురించి వివరించారు. ఆయనను రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి సత్కరించారు.

ఆక్రమణల తొలగింపు

తిరుపతి రూరల్: పేరూరు పంచాయతీలో శ్మశానం ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం పేరూరు సర్వే నెంబర్ 538–ఎ1, ఎ2, 537లో ఉన్న భూమి శ్మశానంగా నమోదు అయింది. కొందరు స్థలాన్ని ఆక్రమించి షెడ్లు నిర్మించుకున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు శనివారం జేసీబీతో రెండు షెడ్లు తొలగించారు.

గడప గడపలోనూ ఆత్మీయత



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి లక్ష్మి రెండో రోజూ శనివారం సాయినగర్ పంచాయతీలో గడప గడపకూ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆదరించారని, వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సర్పంచ్ డీవీ రమణ పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధే లక్ష్యం

తిరుపతి అర్బన్: సుస్థిర అభివృద్ధి సూచికల లక్ష్యాలను సంబంధిత శాఖలు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్.జవహర్‌రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, మహిళా శిశు సంక్షేమశాఖ, బాల్య వివాహాల నివారణ, పాఠశాల విద్య, స్కిల్ డెవలప్‌మెంట్, గృహ నిర్మాణ శాఖ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

ప్రతిపక్షాలు వాస్తవాల్లోకి రావాలి

తిరుమల : ప్రతిపక్షాలు అబద్ధాలు మానేసి వాస్తవాల్లోకి రావాలని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు అన్నారు. ఆయన శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడు తూ ప్రతిపక్షాలకు మంచి బుద్ధి ప్రసాదించాలని స్వామిని కోరుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుంచి ఆరు శాతానికి తగ్గిందన్నారు. టీడీపీ కన్నా తక్కువ అప్పులు చేసింది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని, నీతి ఆయోగ్య నివేదికలో చెప్పిందన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 173 మంది ఎంపిక



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో వీసీ, అధ్యాపకులు

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీ ప్లేస్‌మెంట్ అండ్ కెరియర్ కౌన్సెలింగ్ సెల్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, భాష్యం విద్యా సంస్థలు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 173 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. వారిని వీసీ భారతి, రిజిస్ట్రార్ రజిని, స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ సుజాతమ్మ, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ అనురాధ అభినందించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులతో యువతకు చేయూత



తిరుపతి సిటీ : కౌశల్ వికాస్ యాత్రలో భాగంగా ఏఐఎస్ఈసీటీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ కాలనీలో వీఎస్ టెక్నాలజీస్‌లో శనివారం నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌పై అవగాహన కల్పించారు. వీఎస్ టెక్నాలజీస్ సీఈవో పురుషోత్తం యాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన వారికి ఎన్ఎస్‌డీఎస్ నుంచి సర్టిఫికెట్ వస్తుందన్నారు.

ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న యష్ ఆసుపత్రి వైద్యులు

తిరుపతి తుడా : తిరుపతి నగరం కొర్లగుంట మారుతీ నగర్‌లో శనివారం నుంచి 15వతేదీ వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ వి.రాజ్ యశ్వంత్ తెలిపారు. కంటి సమస్యలు, గైనకాలజీ, జనరల్ సర్జరీ, డెంటల్, జనరల్ మెడిసిన్, చిన్నపిల్లలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న డాక్టర్ క్రిష్ణమూర్తి, డాక్టర్ రమ్య వంటి నిపుణులైన వైద్యులు వైద్య సేవలు అందిచనున్నారని పేర్కొన్నారు. వివరాలకు 8714838714, 8714848714లో సంప్రదించాలని కోరారు.

శరవేగంగా సాంకేతిక పురోభివృద్ధి

చంద్రగిరి: మండలంలోని మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)లో ఈసీఈ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంటలిజెంట్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ పరికరాలు అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. తిరుచ్చి ఐఐఐటీ డైరెక్టర్ ఎన్‌వీఎస్. నరసింహాచారి మాట్లాడుతూ సాంకేతిక రంగంలో పురోభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. ఎంబీయూ వీసీ నాగరాజ రామారావు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సాంకేతిక పరివర్తన అవసరమన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ సారథి, డీన్ విజయ కిషోర్, కన్వీనర్ గౌతం ప్రసాద్ పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న విహారం



తిరుచ్చిపై భక్తులను దర్శనమిస్తున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. వారపు ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేశారు. అనంతరం కల్యాణ మండపంలో ఉత్సవర్లకు కల్యాణం చేపట్టారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఊంజల్ సేవ చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. పెరటాసి మూడో శనివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో విభిన్న కళారూపాలు

తిరుపతి కల్చరల్: ఈనెల 15 నుంచి 23 వరకు జరగనున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వాహన సేవల్లో విభిన్న కళారూపాలు ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలని టీటీడీ జేఈవో సదా భార్గవి అధికారులను ఆదేశించారు. ఆమె శనివారం అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో కళా ప్రదర్శనలకు మంచి స్పందన లభించిందని, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లోనూ మరిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఒడిశా, మధ్యప్రదేశ్, పంజాబ్, గుజరాత్, జమ్మూకాశ్మీర్, ఉత్తరప్రదేశ్, మిజోరం, మణిపూర్ రాష్ట్రాల నుంచి కళాబృందాలు వస్తున్నట్లు జేఈవో తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ సీఏవో శేషశైలేంద్ర, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజగోపాల్, హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, అన్నమయ్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, ట్రాన్స్ పోర్టు జీఎం శేషారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికే గడప గడపకూ మన ప్రభుత్వం



పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం మిట్టకండ్రిగ పంచాయతీలోని మిట్టకండ్రిగ, కుప్పం, కుప్పం హరిజనవాడ, మోటావారికండ్రిగ, పరమాల, పరమాల ఏఏడబ్ల్యూలో గడప గడపకూ మీ హర్షిత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ మిట్టకండ్రిగ పంచాయతీలో రూ.2.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానంద రెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతి నాయుడు, సుధాకర్‌రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, రమేష్‌రెడ్డి, పంచాయతీ కన్వీనర్ భూపతి రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చిట్టిబాబు నాయుడు, కుప్పంబాదూరు పీహెచ్‌సీ చైర్మన్ రామచంద్రారెడ్డి, నాయకులు నాదమునిరెడ్డి, సెంథిల్, మారయ్య, భాస్కర్‌రెడ్డి, సురేష్, హరి, లోకేష్ పాల్గొన్నారు.

10న ఎస్‌జీఎఫ్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక

తిరుపతి ఎడ్యుకేషన్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్–14, 17, 19 జూడో, రైఫిల్ షూటింగ్, టేబుల్ టెన్నిస్, రగ్బీ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ యూ–19 కార్యదర్శి ఎస్.జయరామయ్య తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 10వ తేదీ ఉదయం 8 గంటలకు ఎస్‌పీజేఎన్‌ఎం నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో యూ–14, 17, 19 రైఫిల్ షూటింగ్, 14వ తేదీ ఉదయం 8 గంటలకు యూ–19 జూడో, అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు శ్రీకాళహస్తిలోని ఆర్‌పీబీఎస్ బాలుర జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో యూ–19 టేబుల్ టెన్నిస్, రగ్బీ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆయా పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో హాజరవ్వాలని, మరిన్ని వివరాలకు 93936 21004 నంబరులో

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి

తిరుపతి అర్బన్: పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని జేసీ డీకే బాలాజీ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఆయన శనివారం ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి సఫాయికర్మచారీస్ విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం అదనంగా రూ.6 వేలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. చట్టం ప్రకారం కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందజేయాలని సూచించారు. వారి ఆర్థికాభివృద్ధికి రుణాలు మంజూరు చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్‌ను ఆదేశించారు. డీఆర్వో పెంచల కిషోర్, ఆర్డీవోలు కనకనరసారెడ్డి, రామారావు, కిరణ్ కుమార్, తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.